ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

శుక్రవారం, జులై 31, 2026

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL


https://epaper.eyyaltynews.in/

# వానలు దంచి కొడుతున్నాయ్...

## ఆగస్టులోనూ రచ్చ రంబోలా నేనంట..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:** దేశంలో నైరుతి రుతుపవనాలు ఫుల్ జోష్‌లో ఉన్నాయి. ఇప్పట్లో తగ్గేదేలే అనిపిస్తోంది కూడా.. ఆగస్టు మొదటి వారాల్లో భారీ వానలు దంచికొట్టడం ఖాయమని ఐఎండీ బాస్‌లు చెప్తున్నారు. ఇన్నాళ్లూ వర్షాల్లేక అల్లాడిన రైతులకు ఈ వానలు పెద్ద రిలీఫ్ ఇచ్చాయి. వర్షపాతం లోటు ఏకంగా 14 పడిపోయింది మహారాష్ట్ర, ఎంపీ, రాజస్థాన్‌తో పాటు మన తెలంగాణలోనూ చెరువులు, వాగులు, రిజర్వాయర్లు జలకళతో కిక్కిరిసిపోతున్నాయి. రిజర్వాయర్లు నిండటం, నదులు పొంగిపొర్లడంతో ఈ ఖరీఫ్ పంటల సీజన్ రైతులకు ఫుల్ లాభదాయకంగా ఉండబోతోంది. సింపుల్‌గా చెప్పాలంటే.. ముందు కూడా వానలు రచ్చ లేపడం గ్యారెంటీ!





హైదరాబాద్ ప్రజలకు అదిరిపోయే న్యూస్. నగరంలో మరో రెండు భారీ స్టీల్ ఫ్లైఓవర్లు.. ఎక్కడంటే...? 2



మోదీ ఫేస్‌బుక్ పోస్టుపై ఆంక్షలు.. మెటాకు కేంద్రం మరోసారి సమన్లు 2



యువతకు, ప్రభుత్వానికి మధ్య నమ్మకమే కీలకం: వాంగ్‌చుక్ 2




కిరాయికి మొగుళ్లు కావాలంట.. మగవారికి మస్తు డిమాండ్ భాయ్! 3



అంబర్‌పేట మెయిన్ రోడ్డు దుస్థితి ఇదీ..



మరమ్మతుల కోసం రంగంలోకి దిగిన బీఆర్ఎస్ నేత మోర శ్రీరాములు ముదిరాజ్ టీం



మంత్రి శ్రీధర్ బాబుకు సమస్య వివరిస్తున్న మోర శ్రీరాములు ముదిరాజ్

## శ్రీరాములన్న మరో షాన్‌దార్ మార్క్..

- ఐదేండ్ల సంది అదే పరేషానీ.. రోడ్డు మీద గుంతలతో జనాలు హడల్!
- బోనాల పండగొచ్చినా బల్దియా ఖామోష్.. సందుల్లో మురికి నీళ్ల కహానీ!
- మోర శ్రీరాములన్న ఎంట్రీ.. సొంత పైసలతో దోస్తులతో ఖేల్ స్టార్ట్!
- అటుగా పోతున్న మంత్రి శ్రీధర్ బాబు కాన్వాయ్‌కు బ్రేక్..
- స్పాట్‌లోనే గ్రేటర్ కమిషనర్‌కి గట్టిగ కాల్!
- అన్ని పన్లు ఇడిసి పెట్టి ..ఇది సక్కపెట్టాలని క్లాస్
- 'శభాష్ శ్రీరాములు బాయ్'.. అంబర్‌పేట గల్లీల్లో పబ్లిక్ జేజేలు!

# అంబర్‌పేట రోడ్డు ముచ్చట సక్కజేసిన బిందాస్ భాయ్..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 30:** సిటీలనే మస్తు ఫేమస్ అయిన అంబర్‌పేట మెయిన్ రోడ్డుల నడువాలంటే జనాలు సచ్చిబతుకుతున్నారు. పొద్దుగాల లేచింది మొదలు రాత్రి దాకా వందలాది బండ్లు తిరిగే దారిలో, ఒక ఇరవై మీటర్ల దాకా అడుగడుగునా పెద్ద పెద్ద గోతులే. వాన పడ్డా పడకపోయినా ఆ గుంతల నిండా మురికి నీళ్లే. బాగ్ అంబర్‌పేట దిక్కు నుంచి వచ్చే వరద అంతా ఇక్కడే జమాయించి, బండ్లు నడిపేటోళ్లకు సుక్కలు సూపడుతన్నయి. ఇక మహంకాళి బోనాల జాతర దగ్గరికొచ్చినా బల్దియా ఆఫీసర్లు మాత్రం గప్‌చుప్‌గా కూసోని తమాషా చూస్తున్రు. అయితే ఈ పరేషానీని చూసి మన బాగ్ అంబర్‌పేట బిఆర్ఎస్ లీడర్ మోర శ్రీరాములు ముదిరాజ్ ఊరికే కూసోలేదు. "జనాలు ఇంత తక్లీఫ్ పడుతుంటే చూస్తూ ఎట్లా ఉంటాం?" అని, సొంత పైకంతో రంగంలోకి దిగిండు. తన దోస్తులను వెంటేసుకుని, డస్ట్ లారీ తెప్పించి, పలుగు-పారలు పట్టి రోడ్డును సక్కజెప్పే పని షురూ చేసిండు.

### అదే టైంలో పెద్ద సీన్..!.. టక్కున ఆగిన మంత్రి శ్రీధర్ బాబు కాన్వాయ్

అది చూసి అటుగా వరంగల్ పోతున్న మంత్రి శ్రీధర్ బాబు కాన్వాయ్ సటుక్కున ఆగింది. "ఏంది కథ?" అని మంత్రి కారు దిగి అడిగితే, మన శ్రీరాములన్న వినయంగా అసలు మేటర్ పూరా క్లియర్ కట్‌గా చెప్పిండు. శ్రీరాములన్న జిగ్రాకి, సోషల్ సర్వీస్‌కి మంత్రి శ్రీధర్ బాబు పూరా ఫ్లాట్ అయిపోయిండు. అక్కడికక్కడే గ్రేటర్ కమిషనర్‌కి ఫోన్ కొట్టి, "అన్ని పన్లు ఇడిసిపెట్టి, ఈ రోడ్డు పంచాయితీని అప్పటికప్పుడు సక్కబెట్టాలి" అని ఆర్డర్ ఏసిండు. మంత్రి ఆర్డర్ వేసిన గంటలోనే అధికారులు పరుగులు పెడుతూ సీన్ చూసిపోయిన్రు. మొన్నటికి మొన్న శ్రీ రమణ చౌరస్తా కాడ బస్సు ప్రయాణికుల కోసం సొంత పైసలతో బస్ స్టేషన్ కట్టిన శ్రీరాములన్న, ఇప్పుడు ఏకంగా రోడ్డు సమస్యకే మోక్షం తెప్పించిండు. దాంతో అంబర్‌పేట పబ్లిక్ అంతా "హాట్సాప్ శ్రీరాములన్న.. లీడర్ అంటే గిట్లనే ఉండాలె, తేరేకో సలామ్ భాయ్!" అంటూ జేజేలు కొడుతున్నరు.

## తక్లీఫ్ తీర్చేదాక పబ్లిక్ వెంటే ఉంటా..

**రోడ్డు పంచాయితీ తేలేంత వరకు ఊరుకోను: మోర శ్రీరాములు ముదిరాజ్, బీఆర్ఎస్ నేత**

"అసలు అంబర్‌పేటల ఏం నడుస్తుందో బల్దియా సార్లకు కనిపిస్తలేదా.. పొద్దుగాల లేస్తే ఈ మెయిన్ రోడ్డు మీద వేలాది మంది జనం, అక్కాచెల్లెళ్ళు, చిన్న పిల్లలు బండ్ల మీద పోతుంటే.. ఆ గుంతల పడి




సచ్చిబతుకుతున్నారు. ఐదేండ్ల సంది గిదే పంచాయితీ.. ఇగ బోనాల జాతర దగ్గరికొచ్చింది. ఊరంతా అమ్మవారికి బోనాలు ఎత్తుకుని వచ్చే దారి ఇది. జనాలు ఆ మురికి నీళ్లకెళ్ళి నడుచుకుంట పోవాలా.. సర్కార్ పట్టించుకోకపోతే మనం చూస్తూ ఊరుకుంటామా.. అందుకే నా సొంత ఖర్చుతో, నా దోస్తులతో కలిసి రోడ్డు మీద డస్ట్ వేసి గుంతలు పూడ్చే పని షురూ చేసినా. అదే టైంలో అటుగా వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు సారు ఇది చూసి ఆగడం, సమస్య తీవ్రత చూసి వెంటనే బల్దియా కమిషనర్‌కి ఫోన్ కొట్టి ఆర్డర్ వేయడం మంచి విషయమే. కానీ ఒక్కటి గుర్తుపెట్టు కోన్రి.. మాటలు చెప్పడం కాదు.. అంబర్‌పేట ప్రజలకు పర్మనెంట్ రోడ్డు పడేంత వరకు, ఈ పంచాయితీ తేలేంత వరకు ఈ శ్రీరాములు ఊరుకోడు. తక్లీఫ్ తీర్చేదాక జనాల వెంటే ఉంటా!"

## గ్రేట్ జాబ్ చందూ టీమ్..

### బాగ్ అంబర్‌పేటల 'సర్' ఫుల్ సక్సెస్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 30:** చెప్పినట్టే టార్గెట్ ఫినిష్ చేశారా బ్రదర్.. బాగ్ అంబర్‌పేట్ డివిజన్ పోలింగ్ బూత్‌లు 25, 39 పరిధిలో "సర్" నమోదు ప్రక్రియను దాదాపుగా కంప్లీట్ చేసిన్రు. డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ సీహెచ్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో దాదాపు నెల రోజులుగా సాగిన ఈ స్పెషల్ డ్రైవ్ సక్సెస్ ఫుల్‌గా ముగిసింది.



ఆగస్టు 3 ఆఖరి తేదీ కావడంతో సమయం వృధా చేయకుండా, చందూ టీం ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను పర్ఫెక్ట్‌గా నింపి ఆఫీసర్లకు అందజేయడంలో ఫుల్ కోఆపరేట్ చేసింది. దాదాపు నెల రోజులుగా పెట్టిన కష్టం ఫలించడంతో బిఆర్ఎస్ శ్రేణులు, చందూ టీం మెజారిటీ ఓటర్ల నమోదు పూర్తి చేసి కిర్రాక్ పనితనం చూపించిన్రు..

## తెలంగాణ ఇంజనీర్లను తక్కువ అంచనా వేస్తే చూస్తూ ఊరుకోం: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మాస్ ఫైర్..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:** రేవంత్ రెడ్డికి మన తెలంగాణ ఇంజినీర్లను అవమానించే హక్కు ఎవరు ఇచ్చిండ్రు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా సూటిగా ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన కేటీఆర్.. "జీవితంలో ఎప్పుడైనా ఒక్క కాంపిటీటివ్ ఎగ్జామ్ రాసిండా.. ఉద్యోగానికి ఇంటర్వ్యూ ఇచ్చిండా.. ఏదైనా కంపెనీలో పనిచేసిన అనుభవం ఉందా అని నిలదీసిండు. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా స్టార్ట్ అయి బ్లాక్‌మెయిల్ పాలిటిక్స్ చేసిన చరిత్ర రేవంత్ ని, పైసలు పెట్టి బీఆర్ఎస్ లీడర్ల శ్రమతో సీఎం సీటు కొనుక్కున్న



వ్యక్తి.. ప్రపంచ స్థాయిలో రాణిస్తున్న మన తెలంగాణ యూత్‌ను కించపరచడం కరెక్ట్ కాదని చెప్పారు. తెలంగాణ యువతకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ గట్టిగా డిమాండ్ చేసిండు!

## పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి..

### హరీష్ రావు సంచలన విషయాలు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించిందని మాజీ మంత్రి హరీష్ రావు చెప్పిండు. యశోద ఆసుపత్రిలో ఆయనకు ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్ నడుస్తోంది. హరీష్ రావు అసలు విషయం చెబుతూ.. పెద్ది అన్నకు వచ్చింది హార్ట్ ఎటాక్ కాదని, ఊపిరితిత్తుల ప్రాబ్లమ్ అని



క్లారిటీ ఇచ్చారు. గత 20 రోజులుగా హిమోగ్లోబిన్ టాబ్లెట్లు వాడకపోవడంతో రక్తం చిక్కబడి, ఊపిరితిత్తుల నుంచి గుండెకు పోయే వాల్వ్‌లో బ్లాక్ ఏర్పడింది. అస్వస్థతకు గురైన రోజు దాదాపు అర గంటకు పైగా గుండె కొట్టుకోవడం ఆగిపోవడంతో మెదడుకు ఆక్సిజన్, బ్లడ్ సప్లై నిలిచిపోయి తీవ్ర నష్టం జరిగింది. హరీష్ రావు స్వయంగా ఆసుపత్రి వద్దే ఉండి పర్యవేక్షిస్తున్నారు. హైదరాబాద్, ముంబై డాక్టర్లతో పాటు అమెరికా, లండన్ ల్యాండ్ అయ్యే టాప్ స్పెషలిస్ట్ డాక్టర్లకు రిపోర్ట్స్ పంపి ఆన్‌లైన్ కాన్ఫరెన్స్‌లో సలహాలు తీసుకుంటూ బ్రతికించుకోవడానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నారు.

పెద్ది అన్న జల్దీ కోలుకొని తిరిగొ రావాలని అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర తపనతో ప్రార్థిస్తున్నారు.

## ఎంప్లాయీస్‌కి రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్..

### రూ.6,000 కోట్లు క్లియర్.. పండగ చేసుకుంటున్న పెన్షనర్లు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:** చెప్పిన మాట నిలబెట్టుకున్న రేవంత్ సర్కార్. గత 100 రోజుల్లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ బకాయిలకు సంబంధించి ఏకంగా రూ. 6,000 కోట్లను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం మరో రూ. 2,000 కోట్లు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతీసారి రూ. 2,000 కోట్ల చొప్పున మూడు విడతల్లో మొత్తం రూ6,000 కోట్లు ఇచ్చారు. దీంతో రిటైర్డ్ ఉద్యోగుల కమ్యూటేషన్ బాకీల ముచ్చట పూర్తిగా ఖతమైపోయింది. కొంచెం ఫైనాన్షియల్ టైట్ ఉన్నా, ఉద్యోగులు & పెన్షనర్ల క్షేమమే ఫస్ట్ అని భావించి మిగిలిన బకాయిలను



కూడా స్టెప్‌బై స్టెప్ క్లియర్ సర్కార్ ప్రామిస్ చేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ కిర్రాక్ నిర్ణయంతో ఉద్యోగులు, పెన్షనర్లు ఫుల్ ఖుషీ అవుతున్నరు!

## ఏఐజీకి కేసీఆర్.. మనవడు హిమాన్షుకు మైనర్ సర్జరీ..కంగారు పడొద్దన్న డాక్టర్లు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:** కేసీఆర్ ఫ్యామిలీలో చిన్న టెన్షన్.. కేటీఆర్ కుమారుడు, కేసీఆర్ మనవడు కలవకుంట్ల



హిమాన్షుకు చిన్న శస్త్రచికిత్స జరగడంతో తాజాగా మాజీ సీఎం గురువారం నేరుగా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి చేరుకున్నడు. హాస్పిటల్‌కు చేరుకున్న కేసీఆర్.. డాక్టర్లతో మాట్లాడి హిమాన్షు హెల్త్ కండిషన్, సర్జరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నడు. సర్జరీ నేపథ్యంలో కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులతో పాటు బీఆర్ఎస్ ముఖ్య నేతలు కూడా ఆస్పత్రిలోనే ఉన్నరు. హిమాన్షుకు జరుగుతున్నది చాలా సాధారణమైన శస్త్రచికిత్స అని, ఆయన ఆరోగ్యం ప్రస్తుతం పూర్తి స్థాయిలో నిలకడగా ఉందని ఏఐజీ వైద్యులు తెలిపారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నకు క్రిటికల్..

### యశోదలో బీఆర్ఎస్ నేతల పరామర్శ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 30:** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నకు ఉన్నట్టుండి గుండెపోటు రావడం అందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రస్తుతం ఆయన సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. గురువారం నాడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, అంబర్‌పేట నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ యశోద హాస్పిటల్‌కు చేరుకున్నారు. పెద్ది కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, "ఏమీ కాదు, ధైర్యంగా ఉండండి" అని భరోసా ఇచ్చారు.



## ఖేలో ఇండియాలో మన తెలంగాణ పిల్లలు మెడల్స్ కొట్టేలా ఎస్ఏటీజీ కిర్రాక్ ప్లాన్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 30:** మన గడ్డపైనే ఖేలో ఇండియా యూత్ గేమ్స్.. పతకాల వేటలో మన ప్లేయర్లను టాప్‌లో నిలబెట్టేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎస్ఏటీజీ గట్టి స్కెచ్ వేసింది.ఎస్ఏటీజీ వైస్ చైర్‌పర్సన్ డా. ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్ అధ్యక్షతన స్టేట్ స్పోర్ట్స్ అసోసియేషన్లతో బొమ్మ కనబడేలా మీటింగ్ జరిగింది. సెలెక్షన్ ట్రయల్, ఫస్ట్ లెవల్ క్యాంప్, కోర్ క్యాంప్ అని మూడు స్టెప్స్‌లో సైంటిఫిక్ కోచింగ్ ఇవ్వబోతున్నారు.

"మన దోస్తులు స్వరాష్ట్రంలోనే మెడల్స్ దంచి కొట్టాలి.. కావాల్సిన సపోర్ట్, కోచింగ్ మొత్తం మేమిస్తాం" అని సోనిబాల దేవి మాస్ భరోసా ఇచ్చారు.ఈ కిర్రాక్ మీటింగ్‌లో డిప్యూటీలు రవీందర్ , శ్రీనివాస్ , అశోక్ , సీఆర్వో కాలేరు సురేష్ , తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి , ప్రతినిధి ప్రవీణ్ తో పాటు అథ్లెటిక్స్ , సైక్లింగ్ , ఆచారి , జిమ్నాస్టిక్స్ , బ్యాడ్మింటన్ , మల్లఖంబ్ , గట్కా , కలరిపయట్టు సంఘాల అధ్యక్షులు , సెక్రటరీ ప్రెసిడెంట్లు పాల్గొన్నరు..



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## సెన్సెక్స్ 274 పాయింట్లు జంప్..
# 24,300 పైన ముగిసిన నిఫ్టీ




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. పశ్చిమ ఆసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలపై ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో రోజంతా ట్రేడింగ్ పరిమిత శ్రేణిలో సాగింది. ఆటో రంగ షేర్లకు వచ్చిన కొనుగోళ్లు మార్కెట్‌కు మద్దతుగా నిలిచాయి.బీఎస్ఈ సెన్సెక్స్ 273.55 పాయింట్లు లేదా 0.35 శాతం పెరిగి 77,928.15 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 66.95 పాయింట్లు లేదా 0.28 శాతం లాభపడి 24,317.15 వద్ద ముగిసింది.రోజంతా ఒడుదొడుకులు కనిపించినా చివర్లో కొనుగోళ్లు పెరగడంతో సూచీలు గ్రీన్‌లో నిలిచాయి.నిఫ్టీలో మహీంద్రా అండ్ మహీంద్రా, కోల్ ఇండియా, ఐషర్ మోటార్స్ అత్యధిక లాభాలు నమోదు చేశాయి. ఈ షేర్ల బలమైన ప్రదర్శనతో మార్కెట్‌కు ఊతం లభించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.35 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 0.56 శాతం నష్టపోయాయి.

## విద్యార్థుల భవిష్యత్తు కంటే రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం: ఖర్గే



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ జూలై 30:** ప్రభుత్వ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026పై రాజ్యసభలో తీవ్ర వాగ్వాదం జరిగింది. చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కంటే రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని ఆరోపించారు. ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జి జరిగిందని ఖర్గే ఆరోపించారు. ఢిల్లీ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోనే పనిచేస్తాయని గుర్తు చేశారు.విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలపై ఆయన సభలో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

## పీఓకేలో పాక్ దమనకాండ..
## 40 మంది మృతిపై బ్రిటన్ తీవ్ర ఆగ్రహం



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో చెలరేగిన హింసపై అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. నిరసనకారులపై పాకిస్థాన్ భద్రతా బలగాలు జరిపిన దమనకాండలో 40 మందికి పైగా పౌరులు మరణించగా, డజన్ల కొద్దీ ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై పలువురు బ్రిటిష్ పార్లమెంటేరియన్లు, మానవ హక్కుల సంస్థలు తీవ్రంగా స్పందించాయి. బ్రిటిష్ లేబర్ పార్టీ ఎంపీ లియామ్ బైర్న్ మాట్లాడుతూ.. పీఓకేలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై కాల్పులు జరపడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. కమ్యూనికేషన్లపై నిషేధం విధించడం, మానవ హక్కులను ఉల్లంఘించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.


## కామన్వెల్త్ గేమ్స్ 2026.. జావెలిన్ త్రో ఫైనల్లో ముగ్గురు భారత అథ్లెట్లు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలిన్ త్రో విభాగంలో భారత అథ్లెట్లు సత్తా చాటారు. ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రాతో పాటు రోహిత్ యాదవ్, యశ్వీర్ సింగ్ అత్యుత్తమ ప్రదర్శనతో ఫైనల్ మెడల్ రౌండ్‌కు అర్హత సాధించారు. గ్లాస్గోలో తీవ్రమైన ఈదురుగాలులు,




ప్రతికూల వాతావరణం నడుమ జరిగిన క్వాలిఫైయింగ్ రౌండ్‌లో ఏ ఒక్క అథ్లెట్ కూడా ఆటోమేటిక్ క్వాలిఫికేషన్ మార్క్ అయిన 84.00 మీటర్ల లక్ష్యాన్ని దాటలేకపోయారు. దీంతో టాప్-12లో నిలిచిన ప్రదర్శనల ఆధారంగా ఫైనలిస్టులను నిర్ణయించారు. గాయం నుంచి కోలుకొని మైదానంలోకి దిగిన నీరజ్ చోప్రా, తన రెండో ప్రయత్నంలో 79.61 మీటర్ల దూరం విసిరి 5వ స్థానంలో నిలిచాడు. రోహిత్ యాదవ్ తన ప్రదర్శనతో 78.37 మీటర్లు నమోదు చేసి 9వ స్థానంలో నిలిచాడు. ఇక యశ్వీర్ సింగ్ మూడో యత్నంలో 78.36 మీటర్ల దూరం విసిరి 10వ స్థానంతో ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నాడు. ఈ క్వాలిఫైయింగ్ పోటీల్లో శ్రీలంకకు చెందిన రుమేష్ పతిరాగే (82.84 మీటర్లు) అగ్ర స్థానంలో నిలవగా, పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ (78.63 మీటర్లు) 7వ స్థానంతో ఫైనల్‌కు చేరాడు. ముగ్గురు భారత అథ్లెట్లు పతకం కోసం పోటీపడనున్న జావెలిన్ త్రో ఫైనల్ పోరు శుక్రవారం రాత్రి జరగనుంది.

## ఎగుమతులకు హబ్‌గా తెలంగాణ..
# గతేడాది రూ.1,22,655 కోట్ల ఎక్స్‌పోర్ట్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30:** తెలంగాణ రాష్ట్రంలో ఎగుమతుల వృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు కొత్త మార్కెట్ల అన్వేషణపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో సీఎస్ అధ్యక్షతన రాష్ట్ర ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఎగుమతుల ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరింత ఊతమివ్వడంతో పాటు తెలంగాణను దేశంలోని ప్రముఖ ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం నుంచి రూ.1,22,655 కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయని అధికారులు సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, ఉద్యానవన పంటలు (హార్టికల్చర్), పౌల్ట్రీ ఉత్పత్తులు, వెజిటబుల్ సీడ్స్, రెడ్ చిల్లీ తదితర రంగాల్లో ఎగుమతులను గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

## మోదీ రూ.151 లక్షల కోట్లు
# అప్పు చేశారు: సీఎం రేవంత్‌రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అప్పులు ఎక్కువగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందరూ ప్రధాన మంత్రుల కంటే మోదీ అప్పులు ఎక్కువ చేశారని తెలిపారు. గురువారం ఎంసీహెచ్‌ఆర్డీలో సీఎం మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్యం నుంచి 2014 వరకూ రూ.51లక్షల కోట్ల అప్పు ఉందని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు ప్రధాని రూ.151లక్షల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. విమర్శలు గుర్తు చేసుకుంటూ ఉంటే మనం మనుగడ సాధించలేమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## వందేమాతరం బిల్లుకు లోక్ సభ ఆమోదం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** జాతీయ గేయం వందేమాతరాన్ని అవమానించడం లేదా దాని గానానికి ఆటంకం కలిగించడాన్ని నేరంగా పరిగణించే కీలక బిల్లుకు లోక్‌సభ గురువారం ఆమోదం ముద్ర వేసింది. జాతీయ గౌరవ పరిరక్షణ (సవరణ) బిల్లు, 2026ను ప్రతిపక్షాల నిరసనల మధ్య సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. నిన్న ఈ బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందింది.1971 నాటి జాతీయ గౌరవ పరిరక్షణ చట్టానికి ఈ బిల్లు సవరణలు చేపడుతుంది. ఇప్పటివరకు జాతీయ జెండా, రాజ్యాంగం, జాతీయ గీతం 'జన గణ మన'కు మాత్రమే ఉన్న చట్టపరమైన రక్షణ ఇకపై వందేమాతరం గేయానికి కూడా వర్తించనుంది

### రాజ్యసభలో కీలక బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. ఇప్పటికే లోక్‌సభ ఆమోదం పొందిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అక్రమ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు, 2026ను కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే వారిని ఏమాత్రం సహించబోమని, పేపర్ లీకేజీల పట్ల తమ ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ప్రశ్నాపత్రాల లీకేజీని ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని విద్యార్థులు, యువత ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఈ బిల్లు ఒక నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడంలో ప్రధానమంత్రి ఏమాత్రం జాప్యం చేయలేదని కేంద్రమంత్రి వెల్లడించారు.

## బిహార్ స్టైల్ జెన్‌గ్ నిరసన

### - బారికేడ్ల చోరీ- పోలీసులతోనే టగ్ అఫ్ వార్- ఫుల్ ఫన్నీ ఇన్సిడెంట్స్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** నీట్ పేపర్ లీకేజ్?, విద్యా వ్యవస్థలోని లోపాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఇటీవలే దేశ రాజధాని ఢిల్లీ జెన్ జెడ్ నిరసనలతో అట్టుడికిపోయింది. సీజేపీ, నిరుద్యోగ యువత ధర్నాలు, ఆందోళనలు, నిరసన ప్రదర్శనలతో హోరెత్తించారు. ఈ క్రమంలో నిరసనకారులపై లాఠీచార్జ్ చేయగా పలువురు గాయపడ్డారు. అలాగే చెదురుమదురు హింసాత్మక ఘటనలు సైతం జరిగాయి. అయితే బిహార్‌లో జెన్ జెడ్ చేసిన నిరసనలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. నిరసన



ప్రదర్శనల కొన్ని వీడియో క్లిప్‌లు ఫన్నీగా ఉండడంతో నెటిజన్లకు నవ్వు తెప్పిస్తున్నాయి.ప్రశ్నాపత్రాల లీకేజీని వ్యతిరేకిస్తూ జులై 22-25 మధ్య బిహార్ యువత రోడ్డెక్కింది. పట్నా సహా రాష్ట్రంలోని ఇతర నగరాల్లో ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే ఈ నిరసనల సమయంలో బిహార్ విద్యార్థులు చేసిన చేష్టలు అందరికి నవ్వు తెప్పిస్తున్నాయి. అందుకే ఈ ఆందోళనలను 'బిహార్ స్టైల్' జెన్ జెడ్ నిరసనగా పలువురు అభివర్ణిస్తున్నారు.




## మోదీ రాజీనామా లేఖ వైరల్..

### పీఐబీ ఫ్యాక్ట్ చెక్ స్పందనిదే..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేసినట్లు ఆయన సంతకంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ పూర్తిగా ఫేక్ అని కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం నిర్ధారించింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అలాంటి లేఖ ఏదీ విడుదల కాలేదని, మోదీ కూడా దానిపై సంతకం చేయలేదని స్పష్టం చేసింది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ ఫేక్ లెటర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారిక వర్గాల నుంచి నిర్ధారణ చేసుకోకుండా ఇలాంటి సందేశాలను నమ్మకూడదని, ఫార్వర్డ్ చేయకూడదని 'ఎక్స్' వేదికగా సూచించింది పీఐబీ. 'ప్రధాని సంతకంతో ప్రచారంలో ఉన్న లేఖ పూర్తిగా ఫేక్. తప్పుడు పత్రాలు, నకిలీ మెసేజ్ల ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం, తప్పుగా ప్రచారం చేయడం, కొన్ని సందర్భాల్లో ఆర్థిక మోసాలకు పాల్పడటం జరుగుతుంది' అని తెలిపింది.



## యువతకు, ప్రభుత్వానికి మధ్య నమ్మకమే కీలకం: వాంగ్‌చుక్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** నీట్- యూజీ ప్రశ్నాపత్రం లీక్ అంశంపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల ఉద్యమం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పర్యావరణ కార్యకర్త సోనమ్? వాంగ్‌చుక్ కోరారు. ముఖ్యంగా ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులపై ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని ఇచ్చిన హామీని తప్పకుండా నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ వీడియో పోస్టు చేశారు. 'భారతీయ రైల్వేపై నాకు ఎంతో గర్వంగా ఉంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా అదే స్థాయిలో నిలబెట్టుకుంటే మరింత సంతోషిస్తాను' అంటూ వాంగ్‌చుక్ వ్యాఖ్యానించారు.

"రైలు ప్రయాణం నాకు ఎప్పటినుంచో ఇష్టమైనది. ఆ ప్రయాణం చాలా ఆహ్లాదకరంగా అనిపించింది. భారతీయ రైల్వే సాధించిన అభివృద్ధి నిజంగా ప్రశంసనీయం" అని ఆయన వీడియో సందేశంలో తెలిపారు.




## దద్దరిల్లిన ఖేష్మ్ ద్వీపం

### దక్షిణ ఇరాన్‌పై విరుచుకుపడుతున్న అమెరికా వైమానిక దళం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** అమెరికా, ఇరాన్ మధ్య మళ్లీ అగ్గి రాజుకుంది. జోర్డాన్, ఈజిప్టులపై దాడులకు ప్రతీకారంగా టెహ్రాన్‌పై, వాషింగ్టన్ వైమానిక దాడులు చేసింది. క్షిపణి, బాంబు దాడులతో దక్షిణ ఇరాన్ సహా ఖేష్మ్ ద్వీపం దద్దరిల్లింది. కుజెస్తాన్ ప్రావిన్స్‌లోని నాలుగు నగరాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయని ఇరాన్ మీడియా తెలిపింది. అహ్వజ్ నగరంలో ఓ సబ్‌స్టేషన్ ధ్వంసమైందని వెల్లడించింది. గల్ఫ్ ప్రాంతంలోని కిష్ ద్వీపంపై క్షిపణి దాడి జరిగినా ఆస్తి నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. పోర్టు నగరం బందర్ అబ్బాస్‌లో క్షిపణి శిథిలాలు పడి మంటలు చెలరేగాయని చెప్పారు. ఖేష్మ్ ద్వీపంలో నివాసం భవనంపై క్షిపణి పడి ముగ్గురు గాయపడ్డారని ఇరాన్? మీడియా పేర్కొంది. జాతీయ విద్యుత్ గ్రిడ్‌పై క్షిపణి దాడులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని వివరించింది. అమెరికా దాడుల అనంతరం ఖేష్మ్ ద్వీపంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది.


# హైదరాబాద్ ప్రజలకు అదిరిపోయే న్యూస్...

### నగరంలో మరో రెండు భారీ స్టీల్ ఫ్లైఓవర్లు.. ఎక్కడంటే...?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30:** హైదరాబాద్ ప్రజలకు గుడ్ న్యూస్. నగరంలో మరో రెండు స్టీల్ ఫ్లైఓవర్లు, ఒక అండర్ పాస్ రానున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం వీటి నిర్మాణానికి తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టీవీ9 సిగ్నల్ వద్ద ఒక స్టీల్ ఫ్లైఓవర్ రానుండగా.. బంజారాహిల్స్ ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వద్ద మరో స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. దాదాపు రూ.368 కోట్లతో ఈ ఫ్లైఓవర్లను నిర్మించాలని ప్రభుత్వం తలపెట్టింది. అలాగే ఒక అండర్ పాస్ కూడా ఇక్కడ నిర్మించున్నారు. దీని వల్ల పంజాగుట్ట, శ్రీనగర్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ భారీగా తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం పంజాగుట్ట నుంచి టీవీ9, బంజారాహిల్స్ వెళ్లే మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ ఫ్లైఓవర్ల నిర్మాణంలో సిగ్నల్ ఫ్రీ జర్నీ చేయవచ్చు. ప్రభుత్వం ఈ రెండు ఫ్లైఓవర్లు, ఒక అండర్ పాస్‌కు పరిపాలన అనుమతులు జారీ చేసింది. ఈ మేరకు ఇక్కడ ఫ్లైఓవర్ల నిర్మాణానికి జీహెచ్ఎంసీ ప్రతిపాదనలు పంపగా.. వీటికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రతిపాదనల్లో భాగంగా ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3, జీవీకే మాల్ వైపు రెండు లైన్లతో వన్ వే స్టీల్ ఫ్లైఓవర్ ఉంటుంది. దీని నిర్మాణానికి రూ.147 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఇక టీవీ9 జంక్షన్ నుంచి ముగ్ద జంక్షన్ మీదుగా ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వరకు 3 లైన్లతో ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇందుకోసం రూ.62 కోట్ల వ్యయం



కానుంది. ఇక ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి శ్రీనగర్ కాలనీ వైపు రెండు లైన్ల అండర్ పాస్ రూ.159 కోట్లతో నిర్మించాలని సమగ్ర రిపోర్ట్ తయారుచేశారు.



## జెర్సీ మారినా దేశ ఆత్మ మారదు..

### ప్రియాంక గాంధీ ఘాటు వ్యాఖ్యలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** భారత హాకీ జట్టు సంప్రదాయ నీలం జెర్సీ స్థానంలో ప్రపంచకప్ కోసం కాషాయ రంగు జెర్సీని ప్రవేశపెట్టడంపై మొదలైన చర్చ రాజకీయ రంగు పులుముకుంది. మాజీ కెప్టెన్ విరేన్ రస్క్విన్హా ఈ నిర్ణయాన్ని ప్రశ్నించారు. తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా దీనిపై స్పందించారు. జెర్సీ మార్పు ఒక్కటే కాదని, చరిత్రను మార్చే ప్రయత్నాలు జరిగినా దేశ యువత తన అభిప్రాయాన్ని ఇప్పటికే స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ బయట మీడియాతో మాట్లాడిన ఆమె, దేశ ఆత్మను మాత్రం మార్చలేరని అన్నారు.జెర్సీ మార్చినా, విద్యా విధానంలో చరిత్రను తిరగరాయాలని చూసినా ప్రజల ఆలోచనలను మార్చడం సాధ్యం కాదని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

ట్రెండింగ్, క్రైం

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

జనరల్ న్యూస్ | చూసి ముర్వాలే | శుక్రవారం, జులై 31, 2026


## కిరాయికి మొగుళ్లు కావాలంట.. మగవారికి మస్తు డిమాండ్ భాయ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:**
భాయ్.. మన దగ్గర ఆడపిల్లల పెళ్లి కావడం కష్టం కానీ, యూరప్‌లోని లాత్వియా అనే దేశంలో మాత్రం సీన్ పూరా ఉల్టా ఉంది.. అక్కడ పోరీల కంటే పోరగాళ్ల సంఖ్య దారుణంగా పడిపోయింది. మగవారు దొరకక పాపం అక్కడి అందమైన పోరీలంతా ఒంటరిగానే మిగిలిపోతోంది. పెళ్లిళ్ల సంగతి పక్కన పెడితే.. కనీసం ఇండ్లల్లో కరెంట్ పనులు, ప్లంబింగ్, సామాన్లు మోసేటోళ్లు కూడా లేక అల్లాడిపోతున్నారు. దీనికోసం అక్కడ కొత్తగా ఒక ట్రెండ్ నడుస్తోంది. “హస్బెండ్ ఫర్ ఆన్ అవర్” అనే యాప్‌ల ద్వారా గంటల లెక్కన మొగుళ్లను అద్దెకు బుక్ చేసుకుంటున్నారు.. ఆ అద్దె మొగుళ్లు వచ్చి ఇంటి పనులన్నీ సక్కబెట్టి, కాసేపు ముచ్చట్లు చెప్పి పోతుంటారు. పనైపోయాక గంటకు ఇంత అని




పైసలు చేతిలో పెడుతున్నారు. మగవారికి ఇంత డిమాండ్ ఉన్న దేశం ప్రపంచంలో ఇదొక్కటే ఏమో!



## వెల్కమ్ టు ది జంగిల్.. సాంగ్ స్టిల్స్ షేర్ చేసిన దిశా పటాని..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30:**
బాలీవుడ్ భామ దిశా పటాని తాజాగా ఆ సినిమాలోని ఓ హాటెస్ట్ సాంగ్‌కి సంబంధించిన స్టిల్స్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

## బ్లూ సూట్‌లో అందాల ఆరబోత..

### ప్రగ్య నయన్ పరువాలు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30:**
కళింగ, చక్రవ్యూహం లాంటి పలు సినిమాలతో మెప్పించిన ప్రగ్య నయన్ తాజాగా ఇలా బ్లూ సూట్ లో స్టైలిష్ ఫోజులలో అందాల ఆరబోతతో వైరల్ అవుతుంది.





## బాబోయ్ బ్లాక్ డ్రెస్‌లో భారీగా అందాలు ఆరబోస్తూ.. సీరత్ కపూర్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30:** హీరోయిన్ సీరత్ కపూర్ తాజాగా ఓ మోడ్రన్ బ్లాక్ డ్రెస్ లో తన అందాలు ఆరబోస్తూ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసి వైరల్ అవుతుంది



## అదిరేటి అందంతో.. ఫ్యాషన్ వాక్ చేస్తూ శోభిత ధూళిపాళ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30:** హీరోయిన్, నాగ చైతన్య భార్య శోభిత ధూళిపాళ తాజాగా ఇండియా కల్చర్ వీక్ అనే ఫ్యాషన్ షోలో పాల్గొని ర్యాంప్ వాక్ చేసి తన అందంతో అందర్నీ మెప్పించింది

## మొత్తానికి అయ్యగారు సాధించారుగా..

### ఆ క్లబ్‌లోకి ఎంటర్ అయిన అఖిల్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30:**
అక్కినేని అఖిల్ నటించిన లెనిన్ చిత్రం వంద కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ అయింది. ఈ విషయాన్ని చిత్ర బృందం ఓ స్పెషల్ ద్వారా తెలియజేసింది. అఖిల్ కెరీర్‌లో వంద కోట్లు దాటిన తొలి చిత్రంగా లెనిన్ నిలిచింది. దీనిపై అఖిల్ స్పందిస్తూ.. ఇది మీ కోసమే, నమ్మి, మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అంటూ ఎమోషనల్ అయ్యాడు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీలు ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రం జూలై 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది.



## కిక్కుల వదిన ప్రాణం తీసిండు.. నరికిన తలను చెట్టుకు వేళ్లాడదీసిండు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:**
బీహార్‌లోని జెహానాబాద్ జిల్లా ఇమాద్‌పూర్‌లో ఓ దారుణమైన సీన్ జరిగింది. గంజాయికి బానిసైన కునాల్ కుమార్ అనేటోడు, ఇంట్లో తలను తెగనరికి, ఇంటి ముందున్న చెట్టుకు వేళ్లాడదీసిండు.

ఇంత ఘోరం చేసి కూడా వాడు ఎక్కడికీ పారిపోకుండా అక్కడే కూసోని ఉన్నాడు.



వదిన అన్న దేవి (25) ఒంటరిగా ఉంటే అన్నం పెట్టమని అడిగిండు.

అన్నం పెట్టడం జర లేటయ్యేసరికి వానికి తిక్కరేగి, గొడ్డలి తీసి వదినను నరికి పడేసిండు. అంతటితో ఆగకుండా ఆమె

సమాచారం అందుకున్న పోలీసులు స్పాట్‌కి వచ్చి బాడీని పోస్టుమార్టానికి పంపి, ఆ సైకో గాడిని ఖాకీ జీప్‌లో పాతేసారు. డ్రగ్స్ మత్తులోనే ఈ పని చేశాడా అనే కోణంలో పోలీసులు కేసు నడుపుతున్నారు.



## అనిల్ రావిపూడి సూపర్ స్పీడ్..


### లైనప్‌లో నాలుగు సినిమాలు..

### ఎవరెవరితోనో తెలుసా?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30:**
టాలీవుడ్ స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి సినిమాలు చేసే వేగం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఉన్న స్టార్ దర్శకులతో పోలిస్తే ఆయన అత్యంత వేగంగా సినిమాలను తెరకెక్కించడమే కాకుండా, అద్భుతమైన విజయాల శాతంతో దూసుకుపోతున్నారు. దీంతో ఆయనతో సినిమాలు చేసేందుకు స్టార్ నిర్మాతలు క్యూ కడుతున్నారు. అనిల్ రావిపూడి కూడా వరుసగా పలువురు నిర్మాతలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కుతున్న చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. అనంతరం కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఓ యానిమేషన్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఆ తర్వాత దిల్ రాజు బ్యానర్‌లో ఓ సినిమా, అనంతరం సాహు గారపాటి, సతీష్ కిలారు సంయుక్తంగా నిర్మించనున్న చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఒక సినిమాకు దర్శకత్వం వహిస్తూనే మరో మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అనిల్ రావిపూడి ఫుల్ జోష్‌లో ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.

## పాక్ ఆర్మీ దారుణం...ఓ బాలికను చంపి మరీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** బలూచిస్తాన్‌లో పాకిస్తాన్ ఆర్మీ దారుణాలకు ఒడిగడుతోంది. నిరసనలు, వ్యతిరేకతను అణచి వేసేందుకు ఉక్కు పాదం మోపుతోంది పాకిస్తాన్ ఆర్మీ. ఇందులో భాగంగానే ఓ బాలికను చంపి, హమాస్ తరహాలో సాయుధ వాహనంపై ఆమె శవాన్ని ఉంచి వీధుల్లో ఊరేగించింది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. ఈ వీడియో చూసిన జనాలు షాక్ అవుతున్నారు.ఇది ఇలా ఉండగా పాకిస్తాన్ ప్రభుత్వం నుంచి విముక్తి కోసం బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ గోరిల్లా పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఇందులో భాగంగానే పాకిస్తాన్ సైనిక కాన్వాయ్ లు, ఆస్తులపై తరచూ దాడులు చేస్తున్నారు. ఇటీవల స్వతంత్రం కూడా బలూచిస్తాన్



ప్రకటించుకుంది. ఈ క్రమంలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ చేపట్టిన పాకిస్తాన్....ఇప్పటి వరకు దాదాపు 90 మందిని చంపేసినట్లు వార్తలు వస్తున్నాయి.

## పెళ్లి పేరుతో 40 లక్షల స్కెచ్..

### కన్న బిడ్డను కత్తితో పొడిచిన లత్కోర్ తండ్రి!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30:** బెంగళూరులో ఓ తండ్రి పైత్యం పీక్స్‌కి చేరింది. కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కూతురు లక్ష్మీ దుర్గకు పెళ్లి సంబంధం చూసి, “నేను ఆమె చదువుకి బాగా ఖర్చు చేశాను, నాకు 40 లక్షలు ఇయ్యాలె.. ఆమె జీతం కూడా నాకే రావలె” అని వరుడి సైడ్ వాళ్లని డిమాండ్ చేసింది.

దీన్ని కూతురు, పెళ్లాం గట్టిగా తిరగబడేసరికి వానికి ఈగో దెబ్బతిన్నది.జూలై 25న డైరెక్ట్‌గా కూతురు పనిచేసే కాలేజీకే పోయి, సూణ రూమ్‌లోనే ఆమె మెడ, పొట్ట మీద కత్తితో విచక్షణారహితంగా పొడిచి పారిపోయిండు. ప్రస్తుతం ఆమె హాస్పిటల్‌లో చావుబతుకుల మధ్య పోరాడుతుండగా,



పోలీసులు ఆ కసాయి తండ్రిని జైల్లో తోసేసి కేసు నడుపుతున్నారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396